

లంకాదహనం

హుష్ కాకి

పద్మవ్యూహం

గజేంద్రమోక్షం

జాగృతి

ఒంటెద్దుబండి

ప్రపంచతంత్రం

# ఎల్బీ

# రంగస్థల రచనాభిషేకం

# ఎల్బీ రంగస్థల

# రచనాభిషేకం

**అంకితం**



సహృదయులు

అపురూపమైన ఆత్మీయులు

కళాబంధువు

శ్రీ సారిపల్లి కొండలరావు గారికి

ప్రేమతో

ఎల్.బి.శ్రీరాం

# అదృష్టానిక్కూడా ఓ హద్దుంటుంది! నాకు అదిలేదు!

కూతురి పెళ్ళి... తండ్రి ఉద్యోగం ఢిల్లీలో... అల్లుడిది అమెరికా... పెళ్ళి కోనసీమలో... నిన్ననే పెళ్ళి సెటిలైంది... ఇవేళే పెళ్ళి... రేపే అమెరికా పంపడం... ఇప్పుడు నా గందరగోళం ఆ ఆడపిల్ల తండ్రిలా ఉంది...

ఎప్పుడో ఇరవయ్యేళ్ళ క్రితం నేను రాసి, ఆడి, దేశంమీదకి వదిలేసిన నాటకాలన్నిట్నీ- "ఎల్బీ నవరసనాటకోత్సవం" పేరిట రవీంద్రభారతిలో మూడురోజుల పండగ చేద్దాం అని K.V. రమణాచారిగారు అనడం ఏమిటో... నాటకరంగంలో తమ కిరీటాలకి కొమ్ములు తిరిగిన మహామహులు, హేమాహేమీలందరూ అడిగిందే తడవుగా తలో నాటకం తయారై ఆడ్డానికి వప్పుకోడం ఏమిటో... ఈ సందర్భంగా నా నాటకాలన్నీ కనీవినీ ఎరగని కొత్త తరహాలో సంకలనంగా తేవడానికి నా ప్రియమిత్రుడు నాగేంద్రకుమార్ నడుంకట్టుకోడం ఏమిటో... ఎప్పుడు ఏ గంట ఎక్కడుంటానో తెలియని నేను నా పంచప్రాణాల్నీ ఈ సంకలనం చుట్టూ తిరగమని పంపేసి, నేను ప్రాణంలేని కట్టెతో దేశదిమ్మరినై తిరగడం ఏమిటో... ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు బాపూగారు దీనికి ముఖపత్రరచన చెయ్యటం ఏమిటో... తమ కొమ్ములకే కొమ్ములు తిరిగిన ప్రఖ్యాత చిత్రకారులంతా కుంచెకి చెయ్యికట్టుకుని పేజీ పేజీలో బొమ్మల కొలువు దిద్దడం ఏమిటో... భీష్మద్రోణ కర్ణార్జున కృపాశ్వద్ధామల్లాంటి అతిరథ మహారథ రచయితలంతా "నువ్వా నేనా తేల్చుకుందాం; ఎల్బీ మీద ఎవరికెంత అభిమానమో చూసుకుందాం" అని తమ విల్లులకి కలాలని ఎక్కుపెట్టి వీరంగం ఆడి చెరిగిపొయ్యడం ఏమిటో... సహృదయులు శ్రీ సారిపల్లి కొండలరావుగారు ఓ కాడి భుజానికెత్తుకోవడమేమిటో "ఏమిటో పిచ్చి కల" కాదు! "ఇదంతా పచ్చినిజం"!!

దీనికంతకీ నా దగ్గర సంజాయిషీ లేదు! వీళ్ళంతా సుప్రీంకోర్టు జడ్జీలు! నేను బోనులో ముద్దాయిని! ఈ టోటల్‌ప్రోసెస్‌లో నేను కేవలం "రవీంద్రభారతి" అనే

రంగస్థలాన్ని! ప్రదర్శకులు మాత్రం వీళ్ళే! ఒక్కొక్కరు ఒక్కొక్క నటరాజరూపమై కదలివచ్చి శివతాండవం ఆడిపారేసేరంతే!!

ఎన్ని జన్మల పుణ్యం ఈ ఎల్బీ అనే రవీంద్రభారతిది!?

అదృష్టానికూ్కాడా ఓ హద్దుంటుంది! నాకదిలేదు!

**ఎల్బీశ్రీరాం**

ఎల్బీ రంగస్థల రచనాభిషేకం

లంకాదహనం

హుష్‌కాకి

పద్మవ్యూహం

గజేంద్రమోక్షం

జాగృతి

ఒంటెద్దుబండి

ప్ర'పంచతంత్రం'


సంపాదకవర్గం

పసుమర్తి నాగేంద్రకుమార్

కె. ఎన్. భాస్కర్

డి. చంద్రశేఖర్

ఎల్బీ రంగస్థల రచనాభిషేకం

తొలి ముద్రణ : 2003 నవంబర్ 11

(c) కాపీరైటు రిజర్వుడు

L.B. SRIRAM
8-2-120/115/3, Flat No. 103,
Sairam Sarada Residency,
Near Annapurna Studio Main Gate,
Road No. 2, Banjara Hills,
HYDERABAD - 500 034.

ముఖపత్ర రచనాశీర్వచనం :

బాపు

నాటకచిత్ర రచనాభినందనం :

చంద్ర, బాలి, మోహన్, సుబానీ, బ్నిం, భాస్కర్

This book is digitized and brought to you by Kinige Digital Technologies Pvt. Ltd.

Visit Kinige at www.kinige.com

© Author

© L.B. Sriram

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# సర్వాంగసుందరి

- సంపాదకీయం

ఇలాటి పుస్తకం- నాటకాలిదో, కథలదో, నవలలదో వెలువడాలన్నది ఎప్పట్నుంచో నా కోరిక, కల. ఏ 'కన్యాశుల్కం' నాటకమో, 'గీతాంజలి' సాహిత్యమో, చింతామణి నాటకమో బొమ్మలతో వస్తే ఎంత బావుండేదో వూహించండి. ఎందుకో మరి అటువంటి ప్రయత్నం ఎవరూ చెయ్యలేదు. అందుకు ఏ ప్రచురణకర్త పూనుకోలేదు. ఆ ఆలోచనకే ఎవరూ తావివ్వకపోవడం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ధారావాహికంగా వెలువడే ప్రతీవారపత్రికలోని నవలలకి, కవితలకి ప్రసిద్ధ చిత్రకారులు బొమ్మలు వేస్తుంటారు. వాటిల్లో ఎన్ని రాబోయే తరాల ముందుకు వెళ్ళడానికి నోచుకుంటాయో ఎవరూ చెప్పలేరు. తెలుగు సాహిత్యంలోనూ, ఆంధ్రనాటక సారస్వతంలోనూ ఎన్నెన్ని అమూల్యమైన ప్రక్రియలు వచ్చాయి, అవి ఎన్నాళ్ళబట్టి, ఎన్ని తరాలబట్టి అందర్నీ మురిపిస్తున్నాయి? అటువంటి వాటికి చిత్రసహితమైన ఆకర్షణని, ఆసక్తిని కల్గిస్తే అవి మరెంత జనరంజకమవుతాయి అన్న ఊహలో నేను ఎన్నాళ్ళగానో ఉయ్యాలలూగుతూనే ఉన్నాను. ఉదాహరణకి 'కన్యాశుల్కం' నాటకంలో సన్నివేశాలన్నీ బొమ్మలతో పాటుగాగానీ మనం చదవగలిగితే ఎంత వినోదంగానూ, ఆసక్తికరంగానూ ఉంటాయి? చిలకమర్తి ప్రహసనాలుగానీ, మునిమాణిక్యం హాస్యరచనా సమాహారం ఇటువంటి చిత్రాభిషేకానికి ఎందుకు అర్హతను సంపాదించుకోలేకపోయాయో అర్థంకాదు. అయితే బాపూ, చంద్ర, బాలి, మోహన్, కరుణాకర్, భాస్కర్ ఇత్యాదుల చిత్రాలతో వచ్చినవీ లేకపోలేదు. కానీ నేనంటున్నది అనేకమైన ప్రసిద్ధ రచనలు చిత్రాలంకరణ వర్ణనకు రూపాంతరం చెందలేకపోయాయని. కీర్తికిరీటాలను ధరించడానికి అదొక డిగ్రీయా అని తర్కం మొదలైతే సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా లేను. ముందే చెప్పేను కదా అది నా ఆశ, కల, కోరికా అని. ఇలా ఈ విధమైన ఆలోచనలు ఎన్నో నాలో మెదులుతూ ఉన్న నేపథ్యంలో అనుకోకుండా

నా మిత్రుడు, హితుడు ఎల్బీశ్రీరాం- నవంబర్ నెలలో జరగబోతున్న తన నాటకాల ఉత్సవం గురించి నాతో ముచ్చటించడం జరిగింది సెప్టెంబర్ 23న. ఎల్బీతో నా పరిచయం, స్నేహం పదిహేనేళ్ళనాటిది. పైగా ఆయన రాసిన 'హుష్‌కాకి' ఎన్నో ప్రదర్శనలిచ్చిన క్వాలిఫికేషన్ కూడా ఉంది నాకు. అయితే అది ఆయనతో పరిచయం కాకముందు. నేనూ ఆయన దాదాపు ఒకేసారి మద్రాస్ వెళ్ళాం. నేను ఆంధ్రజ్యోతి సంస్థలో 'జ్యోతిచిత్ర' సినీ విలేఖరిగానూ, ఆయన సినీరచయితగానూ! ఒకరి ధోరణి ఒకరిని బాగా ఆకట్టుకోవడంతో స్నేహితులుగా బిగుసుకుపోక తప్పలేదు. ఆ 'బిగువు'కు ఇద్దరం సరిసమానంగానే గౌరవించుకుంటూ, ప్రేమించుకుంటూ వస్తున్నాం. ఈ స్నేహం నేపథ్యంలో ఆయన ఎప్పుడైతే నాటకోత్సవం అని చెప్పారో సహజంగా నాకు చాలా ముచ్చటేసింది. వెంటనే అభినందించేను. వెనువెంటనే ఆయన మరో ఆలోచన కూడా ప్రస్తావించేరు. అది ఇంకా మరీ రుచిగా అనిపించింది. అది తన నాటకాలన్నిటినీ సంకలనంగా తేవాలని ప్రయత్నిస్తున్నట్టు. సంకలనాలంటే ఓ రకమైన మోజు నాకు. చూడండి కావాలంటే ఏ పెద్ద పుస్తకాల షాపుకి వెళ్ళినా ఇంగ్లీషు రచయితల రచనలన్నీ భారీ సంకలనాల రూపంలో బెదరగొడుతుంటాయి. తెలుగులోనూ వచ్చేయి కొడవటిగంటి రచనలవంటివి. అవి జరిగినప్పుడు నేను లేను. అవి ఎవరు వేశారో అప్పుడు వారెంత ఆనందించేరు అది వాళ్ళ అనుభవం.

సంకలనం మాట చెప్పి ఎలా ఉంటే బావుంటుందండీ అన్నారు ఎల్బీ. చెప్పేను కదా బొమ్మలతోపాటు రావాలన్న కోరిక ఉన్నవాడిని. ఆయన ఇలా చెప్పగానే అలా 'కాన్సెప్ట్' చెప్పేను. ఎల్బీ భోళామనిషి, పైగా నిష్కల్మషమైన స్నేహితుడు. చెప్పగానే కరచాలనం చేసి 'భలే' అన్నారు. అయితే ముందు ఒకే చిత్రకారుడి చేత వేయించాలి బొమ్మలన్నీ అన్నది ఆలోచన. సరే ఆ రోజుకి ప్రస్తావన అయిపోయింది. ఇలా వుండాలి అన్నాను. తర్వాత నాలో మరో ఆలోచన మొదలైంది. మనకి ఆంధ్రరాష్ట్రంలో ఎందరో అద్భుతమైన చిత్రకారులున్నారు. వాళ్ళందర్నీ ఒకే సంకలనంలోకి చేరిస్తే అదో మహాద్భుత ప్రాంగణంలా

అనిపించింది. ఆ ఆలోచన కలగగానే వాళ్ళందరి బొమ్మలన్నీ నేను సింగారించుకున్నంత తన్మయత్వం నన్ను ఆవరించింది. వెంటనే ఫోన్ చేసి ఎల్బీకి చెప్పేను. ఆయనకి నేనంటే ఇష్టమో, నా ఆలోచన ఇష్టమో ఏది ఎప్పుడు చెప్పినా- వెంటనే పొంగిపోయి ఆనందపడిపోతారు. ఈసారీ అదే జరిగింది. ఎవరెవరన్నారు. ఇందులో తమ కుంచెను ఝుళిపించిన వారందరి పేర్లు చెప్పేను. ఒకరిద్దరు పేర్లు చెప్పినవి కూడా ఇతర కారణాలవల్ల కుదరలేదు. ఏడు నాటకనాటికలు అంటే ఏడుగురు రాజకుమారుల్లా, ఏడుగురు చిత్రకారులు కావాలి. జాబితా తయారు చేశాను. ఆ సమయంలో నా ప్రాణమిత్రుడు భాస్కర్‌ని సంప్రతించాను. ఎవరెవర్ని ఎలా కలవాలని. భాస్కర్ అంటే ఆంధ్రజ్యోతి సంస్థలో దాదాపు 20 సంవత్సరాలు అన్ని ప్రచురణలకు బొమ్మలు వేసినవాడు. చిత్రరచనా రంగంలో సుదీర్ఘమైన అనుభవం, మేలైన నైపుణ్యం ఉన్న వ్యక్తి. అందరు చిత్రకారులతోనూ మంచి స్నేహబంధం ఉన్న ప్రియశీలి. నా ఆలోచన విని అందరూ ఇక్కడే ఉన్నారు బాసూ అన్నాడు. బాసూ అన్నది భాస్కర్ ఊతపదం.

బాలి, చంద్ర, మోహన్, కరుణాకర్ చిరునామాలను సంపాదించేడు. వీరి గురించి చర్చిస్తున్నప్పుడు నాకు తళుక్కుమని 'బ్నిం' గుర్తొచ్చారు. ఇటీవల ఆయన చిత్రలేఖనా వ్యాసంగానికి స్వస్తి చెప్పారట. నాకు తెలీదు. కానీ ఆయన ఓ 20 సంవత్సరాల క్రితం 'బాపు' శైలిలో బొమ్మలు వేయడం నాకు గురుతు. ఈయన పేరు వినగానే ఎల్బీ ఉత్సాహాన్ని ప్రకటించేడు. వాళ్ళిద్దరూ మంచి దోస్తులట. ఇలా మా భాస్కర్ నేతృత్వంలో చిత్రకారులందరినీ కలిసి నా సంకల్పం చెప్పేను. ఒక్కరంటే ఒక్కరు కూడా నన్ను నిరుత్సాహపరచలేదు. కానీ ఇదేం పద్ధతీ అన్నట్టుగా చూసేరు. వివరించేక ఎలా చెయ్యాలీ అన్న కల్పనలోకి జారిపోయారు. కళాకారుల హక్కు అది. కల్పన అనగానే కరిగిపోతారు. 'బ్నిం'ని ఫోనులో పలకరించి ఎల్బీ ఇదంతా చెప్పగానే ఆయన కూడా బావుందే ఆలోచన అన్నారు. అయితే బ్నిం ఎంత ఫ్రెండ్ అయినా ఎల్బీకి బ్నిం పూర్వాశ్రమంలో బొమ్మలు వేసేవారని తెలీదు. "నేను ఆయన సంభాషణ రచనాధోరణికి అభిమానినండి, ఆయన

బొమ్మలు కూడా వేస్తారా" అని ఆశ్చర్యపోయారు ఎల్బీ. వేయడం కాదు, చాలా బాగా వేస్తారని ఎల్బీ ఉత్సాహాన్ని రెట్టింపు చేశాను. నేనూ ఎల్బీ కలిసి, బ్నిం ఇంటికి వెళ్ళాలని నిశ్చయించుకున్నాం. సప్తవర్ణ తేజస్సు ఉన్న ఈ చిత్రకారులందరూ పాల్గొనే ఈ పరిషత్తు అనే సంకలనానికి ముఖపత్రం బాపూ వేయాలన్న సూచన కూడా నాదే. సూచన సుళువే. బాపూ అంటేనే ఓ గుబులు మా సినిమా వాళ్ళకి. బయట వారు చాలామంది ఎందరో అయనకి సన్నిహితులున్నారు. వాళ్ళు చెప్పే ఆ అపురూపమైన మాటలు, ఆయన ఛలోక్తులు వింటూను, ఆయన గీసిన కొంటె బొమ్మలు చూస్తూనూ ఆయన పైన పెంచుకున్న ప్రేమాభిమానాలు ఎలా ఉన్నా, ఆయనతో వెళ్ళి మాట్లాడే చొరవ, తెగువ చాలా మందిలో సున్నా. అస్సలు ఈ బాహ్యాలోకపు జీవన వ్యవస్థను దాటి, అందుకు విరుద్ధంగా కాకపోయినా, ఏకొంత్రైన కనీసం దూరంగా ఉండే జీవనశైలి బాపూది. ఆయన దగ్గరకు వెళ్ళాలంటే ఎలా అన్నదే నాకూ ఎల్బీకి పెద్ద మీమాంస. ఇదంతా బ్నింని కలిసే ముందు మా ఆలోచనల్లో జరిగిన తతంగం, కదంబ కార్యక్రమం.

'బ్నిం' దగ్గరికి ఎలాగూ వెళ్ళేం. ఆయనో ఋషి. వెళ్ళి అన్నీ చెప్పి, బాపూ గురించి అడగ్గానే 'అయ్యో ఆయన మంచి వ్యక్తండీ పదండి వెళ్దాం' అని మమ్మల్నిద్దర్నీ భాగవతం షూటింగ్ దగ్గరికి హుటాహుటిన తీసుకెళ్ళేరు. ఓ అరగంట ఉన్నాం. చాలాసేపు మాట్లాడిన అనుభూతి కల్గింది. కానీ తీరా చూస్తే రెండోమూడో మాటలు మాట్లాడేం. అందులో రెండున్నర నావి. అర ఎల్బీగారివి. ఈయనో మొహమాటస్తుడు. స్టార్‌కుండే ఏ లక్షణం, పటాటోపంలేని మనిషి. 'ముఖపత్రం'... అని మిగిలిన శబ్దం అంతా గొంతులోనే ఉండిపోయింది ఎల్బీకి. మిగిలింది అంతా 'బ్నిం'గారు చొరవగా, చనువుగా బాపుగారికి చేరవేశారు. ఆయన నవ్వుతూ 'వేస్తాను' అన్నారు. గంపెడానందం కల్గింది. ఈ చిత్రకారుల్లో సుబానీని కూడా బ్నింగారే సూచించారు.

ఎల్బీ రాసిన ఈ నాటికనాటకాలు ప్రప్రధమంగా ముద్రితమైనప్పుడు చాలా వాటికి బాలీగారే ముఖపత్ర రచన చేశారు. ఒక్క 'పద్మవ్యూహం' నాటికకి మాత్రం చంద్రగారు

వేశారు ముఖపత్రం. అంతా ఒప్పుకున్నారు బొమ్మలు వేయడానికి. బ్నింగారు 'ప్రపంచతంత్రం' నాటకానికి ''బొమ్మలు మీరు వేయం''డని భాస్కర్‌కి సూచించారు. నాకు ఈ సంకలననిర్వహణలో సారధ్యం వహిస్తున్న భాస్కర్ భుజాల పైన అతిపెద్ద బరువు పడింది. ఎందుకంటే 'ప్రపంచతంత్రం' రాసిన నాటకాల్లో అతి పెద్దది. ఎక్కువ బొమ్మలు కావాలి. భాస్కర్ ఉద్యోగపరంగా ఒకే సంస్థలో సుదీర్ఘకాలం ఉండిపోవటం నుంచి చిత్రకారుడిగా అనుకున్నంత పేరు ప్రఖ్యాతులు ఆర్జించుకోలేకపోయాడు. ఇటీవల కొన్నాళ్ళుగా 'ఫ్రీ లాన్సర్'గా పనిచేయడంతో మంచి గుర్తింపు ఇట్టే తెచ్చుకున్నాడు. ఈ ప్రముఖ చిత్రకారులందరితోనూ సన్నిహిత సంబంధాలు భాస్కర్‌కి ఉన్న కారణంగానూ, ఆయన పైన అందరికీ గౌరవ భావం ఉండడం వల్లనే వారందరినీ ఒకే సంకలనంలో చేర్చగలిగే సార్థకత లభించింది నాకు. లేకపోతే ఒక్కొక్కరు ఒక్కో సామ్రాజ్యాన్ని పరిపాలించే 'టెంపర్‌మెంట్' ఉన్న కైజారు వ్యక్తులు వాళ్ళంతా.

ఉట్టి బొమ్మలతో సరిపోదనిపించింది. లబ్ధప్రతిష్టులైన మహారచయితలు, రంగస్థలం నుండి సినీమీడియాకి వచ్చిన రచనా వ్యాసంగ దురంధరులు చేత ఒక్కో నాటికపైన, నాటకం పైన సమీక్షల, విశ్లేషణలు రాయిద్దామన్నాను.

ఏంటనుకుంటున్నారు అన్నట్టుగా చూసేరు ఎల్బీ నా వైపు ఇదంతా అయ్యేపనేనా అన్నట్టు. నాకూ దురాశే అనిపించింది. ఎందుకంటే ముందు రచనంతా చదవాలి. అప్పుడు విశ్లేషణ రాయాలి. ఎవరికంత తీరిక? రాస్తారా? అడిగి లేదనిపించుకోవడమా? అన్నవి నా అనుమానాలు కావు ఎల్బీగారివి. ఆయన చెడ్డ మొహమాటస్తుడు. నాకు మొహమాటం అని చెప్పడానిక్కూడా మొహమాటపడిపోతాడండీ బాబూ! ఎవరెవరిచేత రాయిస్తారు అనగానే ఓ జాబితా చెప్పేను. అందులో కొందరు ఆయనకు స్నేహితులు. కొందరు గురుతుల్యులు. అందరితోనూ నాకు గట్టి అనుబంధం ఉంది. ''మీరెందుకండీ, నేనడుగుతాను, రాస్తే రాస్తారు, లేకపోతే కుదరదంటారు అంతే కదా'' అన్నాను.

ఎల్బీ నాటకరచన విలాసానికి, షోకుకి చెయ్యలేదు. ఆ మాటకొస్తే ఎవరూ అందుకు చెయ్యరు. కానీ రచయితగా ఎల్బీ చాలా ఎమోషనల్. వ్యక్తిగా కూడా అంతేననుకోండి. జీవితం అట్టడుగు పొరల్లో ఉన్న ప్రతీ ఎమోషన్‌ని దండిగా, మెండుగా చవిచూసిన అనుభవం ఆయనది. ప్రతీ పాత్ర జీవితాన్ని ఒరుసుకుంటూ, ఊపిరి పోసుకున్నవే. 20 ఏళ్ళు ఎండలో నడుస్తూ నాటకరచనా ప్రక్రియను నిషాగా తీసుకుని, ఓ ఋషిలా కృషిచేసి, జీవితం ఎంత వెనక్కిలాగడానికి ప్రయత్నించినా, మాట వినకుండా- మొండిగా ఒక్కొక్క రచనని రుధిరదీపంలా వెలిగించేడు. ప్రతిసారి, ప్రతినాటికకి, ప్రతి ప్రదర్శనకి పొంగిపోతూ, నిశబ్దంగా, ఏకాంతంగా గర్వపడుతూ, ఎన్నాళ్ళో జీవితాన్ని ఓ దివ్యనాటక పరిషత్తుగా గడిపిన వ్యక్తి కాదు రచయిత. కాదు కాదు నటుడు.... ఇంకా ప్రయోక్త. అటువంటి వ్యక్తి రచనల- పట్ల నిజమైన మీడియా కమిట్‌మెంట్ ఉన్న వాళ్ళెవరూ సమీక్ష రాయమంటే బెట్టు చెయ్యరన్నదే నా ఆలోచన. అయితే పుస్తకానికి ఎన్నైనా, కొన్నే పేజీలుంటాయి కాబట్టి కొందర్ని ఎంపిక చేసుకుని వారితో ఈ విషయం ప్రస్తావించేను. మొట్టమొదట గొల్లపూడి మారుతీరావుగారికి ఫోన్ చేశాను. ఆయన ఢిల్లీ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఉన్నారు ఫోన్ రిసీవ్ చేసుకున్న సమయానికి. వినగానే 'వెంటనే పంపవయ్యా! నాటకం అంటే ఎందుకు రాయను? పంపు' అన్నారు. ఒక్కటే మాట. పుస్తకం ఆయనకు చేరిన రెండు రోజులకి సమీక్ష మా ఇంటి గుమ్మంలో రెక్కలు కట్టుకుని వాలింది. అలాగే గణేష్‌పాత్రో, ఆదివిష్ణు. అలాగే ఎం.వి.ఎస్. హరనాధరావు, భరణి, గొరీశంకర్... ఒకరు కాదు అందరూ. ఇందులో ఉన్న వారందరూ.

ఏ ఒక్కరూ కూడా 'ఏదో రాసినట్టు' సమీక్షలు లేవు ఈ సంకలనంలో. ఎల్బీపట్ల గౌరవం, ఆ రచనల పట్ల ఏ కాస్తయినా మోహంతోనే రాసేరు. జీవితాన్ని అట్టడుగు నుండి ఉవ్వెత్తు వరకూ ప్రతిబింబించిన ఎల్బీ రచనలు చదివి వీరావేశంతో రాసేరు మహానుభావులు. మహానుభావులు అని ఎందుకన్నానంటే వాళ్ళు చూపించిన శ్రద్ధ, నాటకమనే మీడియా పట్ల చిత్తశుద్ధితో కూడిన వారి అవగాహన, ఆప్యాయత అందుకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1159**

* * *